ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వార్తలు
సోమవారం 8 జనవరి 2024 | 5



ముగ్గును పరిశీలిస్తున్న హరీష్‌మాధుర్, న్యాయనిర్ణేతలు





హరివిల్లు!



బాలయోగి స్టేడియంలో ముగ్గులు వేస్తున్న మహిళలు

అమలాపురంలో..

- ఆకట్టుకున్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి, కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీ
- జీఎంసీ బాలయోగి స్టేడియంలో ముందే వచ్చిన సంక్రాంతి
- సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో భాగస్వామినవుతా
- బహుమతి ప్రదానోత్సవ సభలో తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్‌చార్జి జీఎం హరీష్ బాలయోగి
- విజేతలకు నగదు, కన్సొలేషన్ బహుమతులు అందజేత

అమలాపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి):

సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ కోసం చేపట్టే ప్రతి కార్యక్రమంలోనూ తాను భాగస్వామి అవుతానని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్ పేర్కొన్నారు. "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్గసీమ సుకేతన" ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఘనంగా జరిగాయి. బహుమతి ప్రదానోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరైన హరీష్‌మాధుర్ మాట్లాడుతూ అమలాపురంలో ప్రతిఏటా ఈ పోటీలు విజయవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. మొబైల్, ట్విటర్, ఫేస్‌బుక్ వంటి వాటిలో బిజీబిజీగా గడుపుతున్న ఇప్పటివారికి సంస్కృతీ, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మహిళా లోకంపై ఉందన్నారు. తన తండ్రి జీఎంసీ బాలయోగి లోక్‌సభ స్పీకర్ హోదాలో బిజీగా గడిపేవారని... తాను అమ్మ, అక్కల మధ్య పెరిగి ఇంతటివాడిని అయ్యానని చెప్పారు. మహిళలంటే తనకు ఎనలేని గౌరవమని, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ఏ కార్యక్రమం చేయడానికైనా ముందుండి సహకరిస్తానని హరీష్ స్పష్టం చేశారు. మహిళలు తమ ముగ్గులతో ఎన్నో సందేశాలను అందించారన్నారు. తల్లి గర్భంలోనే పిల్లలను కడతేరుస్తున్న వైనంపై వేసిన ముగ్గు తన మనసును కలచి వేసిందన్నారు. పవర్ సేవింగ్, ఇతర అనేకమైన కీలక అంశాలను ముగ్గుల రూపంలో సందేశాలిచ్చిన మహిళా లోకానికి ఆయన అభినందనలు తెలిపారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సిబ్బందిని అభినందించారు. కోనసీమ జిల్లా ఇన్‌చార్జి ఆచంట వెంకట్ అధ్యక్షతన జరిగిన సభలో రాజమహేంద్రవరం సర్క్యులేషన్ మేనేజరు బి.గోపాలకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి వచ్చిందంటే వీధులు ముగ్గులతో కళకళలాడేవని, క్రమంగా ఆ పరిస్థితులు కనుమరుగవుతున్నాయన్నారు. యాడ్స్ మేనేజరు పి.కృష్ణారావు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు నేటి మహిళా లోకం ఆదర్శంగా ఉండాలని కోరారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన శ్రీగిరి పద్మావతి, యెండూరి సీతామహాలక్ష్మి, కార్టూనిస్టు మాడా రాము మాట్లాడుతూ ప్రతిఏటా ఆంధ్రజ్యోతి నిర్వహించే ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభిస్తోందన్నారు. విజేతల వివరాలను వారు వెల్లడించారు.

కార్యక్రమంలో అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు, సీనియర్ జర్నలిస్టు టీకే విశ్వనాథ్, టీడీపీ సీనియర్ నాయకుడు బత్తుల సాయి, కోనసీమ జిల్లా డెస్క్ ఇన్చార్జి అల్లంరాజు కిరణ్, సీనియర్ సబ్ ఎడిటర్ గుత్తుల శేషగిరిరావు, ఉపాధ్యాయుడు అరిగెల వీరార్జున్, ఆంధ్రజ్యోతి ఎడ్వర్టైజ్‌మెంట్ స్టాఫ్ అడపా శ్రీనివాసరావు (అమలాపురం), సతీష్ (రాజోలు), సర్క్యులేషన్ సీవో ప్రవీణ్, ఏబీఎన్ రాజా, విలేకరులు జి.ప్రకాష్, గోపి, ప్రఫుల్‌కుమార్, సత్యనారాయణ, కొండలరావు, సీహెచ్ నాయుడు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, నాగు, సర్వేశ్వరరావు, రాజబాబు పాల్గొన్నారు. అనంతరం ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సిబ్బంది తరపున పోటీలకు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించిన హరీష్‌మాధుర్‌ను జిల్లా ఇన్‌చార్జి వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. న్యాయ నిర్ణేతలకు జ్ఞాపికలు అందించారు. కాగా కోనసీమ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో వచ్చిన మహిళలు, యువతులు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.

విజేతలు వీరే...

బండారులంకకు చెందిన ఎండీఎన్ మల్లేశ్వరి (ప్రథమ), రామచంద్రపురానికి చెందిన కడలి శ్రీదేవి (ద్వితీయ), అమలాపురానికి చెందిన పి.లక్ష్మీదుర్గ (తృతీయ)లకు నగదు బహుమతులను స్పాన్సర్, టీడీపీ నేత హరీష్‌మాధుర్ అందజేశారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలకు మూడోసారి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒకసారి రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీల్లో పాల్గొన్నాను. రాష్ట్ర విభజన అనంతరం రెండోసారి రాష్ట్రస్థాయి ముగ్గుల పోటీలకు ఎంపిక కావడం మధురానుభూతి కలిగించింది. ముత్యాల ముగ్గులతో పుడమితల్లి పులకించిపోతుందని నమ్మకం. చిన్నతనం నుంచే ముగ్గులంటే ఎంతో ఇష్టం. అయితే చిత్రలేఖనం అంటే మరీ మక్కువ. చుక్కలను ముగ్గుతో కలపడంలో నేర్పు సాధించా. ముగ్గుకి రంగుల మేళవింపు ఒక కళ.

ఎండీఎన్ మల్లేశ్వరి, బండారులంక
ప్రథమ బహుమతి విజేత

పట్టుదలతో వచ్చా... సాధించా

ద్వితీయ స్థానం సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. మొదటి మూడు స్థానాల్లో ఏదో ఒకటి కచ్చితంగా సాధించాలన్న పట్టుదలతో వచ్చాను. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి వారి ఆతిథ్యం ఎంతో బాగుంది. భవిష్యత్తులో జరిగే పోటీల్లో ప్రథమ స్థానం సాధిస్తానన్న నమ్మకం పెరిగింది.

కడలి శ్రీదేవి, రామచంద్రపురం
ద్వితీయ బహుమతి విజేత

కళాత్మకంగా పోటీలు

ముగ్గుల పోటీ ఎంతో కళాత్మకంగా సాగింది. తృతీయ స్థానం సాధించడం మరిచిపోలేని అనుభూతి. పోటీతత్వం పెంచుకునేలా పోటీలు జరిగాయి. కళాత్మకంగానే వేసిన ముగ్గుకు బహుమతి రావడం ఆనందంగా ఉంది. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎప్పుడు ముగ్గుల పోటీలు నిర్వహించినా ముందుంటాను.

పి.లక్ష్మీదుర్గ, అమలాపురం
తృతీయ బహుమతి విజేత








కొన్ని సందేశాత్మక ముగ్గులు







అమలాపురంలో జరిగిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రూ.6 వేల నగదును ఎండీఎన్ మల్లేశ్వరికి అందజేస్తున్న జీఎం హరీష్ బాలయోగి.. (కింద) ముగ్గు

కడలి శ్రీదేవికి ద్వితీయ బహుమతిగా రూ.4 వేల నగదును అందజేస్తున్నజీఎం హరీష్ బాలయోగి.. (కింద) ముగ్గు

పి.లక్ష్మీదుర్గకు తృతీయ బహుమతిగా రూ.3 వేల నగదును అందజేస్తున్న జీఎం హరీష్ బాలయోగి.. (కింద) ముగ్గు

కదంతొక్కిన ఆటో కార్మికులు

అమలాపురం టౌన్, జనవరి 7: రాజకీయ పార్టీల అధికార బదలాయింపునకు మహిళల ఉచిత బస్సు ప్రయాణం అజెండాగా మారిందని ఆంధ్రా ఆటోవాలా నేతలు ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అధికార, ప్రతిపక్షాలు విడనాడాలని డిమాండు చేస్తూ వందలాది మంది ఆటో కార్మికులు ఆదివారం అమలాపురంలో కదంతొక్కారు. ఆంధ్రా ఆటోవాలా ఆర్గనైజేషన్ ఐక్య వేదిక నాయకుల ఆధ్వర్యంలో కొంకాపల్లిలోని సత్తెమ్మ తల్లి ఆలయం వద్దకు జిల్లా నలుమూలల నుంచి ఆటో కార్మికులు తరలివచ్చారు. అక్కడి నుంచి భారీ ప్రదర్శన నిర్వహించారు. హైస్కూలు సెంటర్లో బైఠాయించి ఉచిత బస్సు ప్రయాణ నిర్ణయం వల్ల జరిగే నష్టాలను వివరించారు. ఆ ప్రతిపాదనను విరమించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గడియార స్తంభం సెంటర్లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను జిల్లా కార్యదర్శి ఊటాల వెంకటేష్ ప్రారంభించారు. ముఖ్య వక్తగా హాజరైన ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కె.సత్తిబాబు మాట్లాడుతూ ఢిల్లీ మొదలుకుని తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం పథకాన్ని తీసుకువచ్చి అమలు చేస్తున్నారన్నారు. అదే విధానాన్ని రాష్ట్రంలో కూడా త్వరలోనే అమలు చేయనున్నట్టు ప్రకటనలు వెలువడడంతో ఆటో రంగాన్ని నమ్ముకున్న వేలాది మంది నిరుద్యోగ యువత కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఆటో కార్మికులు ఉపాధి కోల్పోతారన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయిస్తే ఆటో కార్మికులకు పునరావాసం కల్పించడంతో పాటు మత్స్యకారులకు అందించే విధంగా జీవనభృతి చెల్లించాలని డిమాండు చేశారు. ఆంధ్రా ఆటోవాలా ఆర్గనైజేషన్ కోనసీమలో ప్రారంభించిన నిరసన ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనుందని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొంతు బాలరాజు, యల్లమిల్లి వెంకటేశ్వరరావు, మోకా శ్రీనివాసరావు, బొలిశెట్టి శంకర్, రాయుడు ప్రసాద్, పిల్లి శ్రీనివాస్, రత్నంరాజు, పితాని సురేంద్ర, ముంగండ ప్రసాద్, దూళి జయరాజ్, ఆకుమర్తి సూర్యారావు, నందిగం నరసింహమూర్తి, శీలం పండు, మట్టపర్తి రామకృష్ణ, బొర్రా సుబ్బారావు, జిల్లా కోశాధికారి మోకా శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు.



పట్టణంలో ఆటో కార్మికుల భారీ ప్రదర్శన



హైస్కూలు సెంటర్లో రోడ్డుపై బైఠాయించిన ఆటో కార్మికులు

బీజేపీతో భారత రాజ్యాంగానికి ముప్పు

- రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు బీజేపీ తొత్తులుగా మారాయి
- కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం

అమలాపురం టౌన్, జనవరి 7: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా పని చేస్తోందని కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం ఆరోపించారు. బీజేపీతో భారత రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందన్నారు. విభజన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా పునర్వ్యవస్థీరణ చట్టంలోని అంశాలను అమలు చేయకుండా బీజేపీ ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. అమలాపురంలోని ముస్లిం షాదీఖానా భవనంలో కాంగ్రెస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బీజేపీ వ్యతిరేక పార్టీలు, ప్రజాస్వామిక సంఘాలతో ఆదివారం నిర్వహించిన సమాలోచన సమావేశానికి జిల్లా శాఖ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి శీలం మాట్లాడుతూ దేశంలో 28 పార్టీల 'ఇండియా' కూటమితో బీజేపీని ఓడించే ప్రయత్నం జరుగుతోందన్నారు. దురదృష్టవశాత్తు ఏపీలో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి తొత్తులుగా మారి రాష్ట్ర ప్రయోజనాలను వదిలి పెట్టాయని విమర్శించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ శ్రేణుల్లో మరింత నూతనోత్సాహం వచ్చిందన్నారు. పలువురు పార్టీలోకి త్వరలోనే రానున్నారని ప్రకటించారు. సమావేశంలో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, శ్రీపతి ప్రకాష్, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అయితాబత్తుల సుభాషిణి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొప్పుల సత్తిబాబు, సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం రుషి, బళ్ల సత్యనారాయణ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి వరదరాజసాంబీ, రైతు నాయకులు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు, ఎస్కే అన్సారీ, రేవు తిరుపతిరావు, బోనం సత్తిబాబు, నిమ్మకాయల సురేష్, జంగా బాబూరావు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు సాకే శంకర్, వడ్డి నాగేశ్వరరావు, వంటెద్దు బాబి, యార్లగడ్డ రవీంద్ర, గోడి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో సమాలోచన సమావేశంలో మాట్లాడుతున్న జేడీ శీలం

మాతృభాషను పరిరక్షించుకోవాలి

- తెలుగులోనే రాయండి, సంతకం చేయండి
- నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్
- రాజమహేంద్రవరం గైట్‌లో ఘనంగా ముగిసిన
- అంతర్జాతీయ తెలుగు మహాసభలు



గవర్నర్ గణేశన్‌ను సత్కరిస్తున్న దృశ్యం



చైతన్యరాజుకు సత్కారం



సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాజానగరం/దివాన్‌చెరువు, జనవరి7 మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ అన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా గైట్ ప్రాంగణంలో జరుగుతున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమాపనోత్సవ సభలో గవర్నర్ గణేశన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు వారంతా తెలుగులోనే రాయడం, సంతకం చేయడం చేయాలని కోరారు. ఇంతవరకు దీనిని పాటించనివారు ఈ సభ నుంచి వెళ్లినప్పటి నుంచి దీనిని ఆచరించాలన్నారు. పిల్లలు ఇంట్లో ఉన్నప్పుడైనా తల్లులు తెలుగులోనే మాట్లాడాలని కోరారు. పిల్లలు తల్లుల నుంచే తెలుగును నేర్చుకుంటారని, తల్లులే ఇంగ్లీషులో మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. తనకు గుజరాత్ మిత్రుని ఇంటి వద్ద రైలు ప్రయాణంలో భాష గురించి ఎదురైన అనుభవాలు వివరించారు. తమ పూర్వీకులు వందలాది సంవత్సరాలు కిందట ఆంధ్రా నుంచి తెలంగాణకు వలస వెళ్లిపోయారని, తాను తెలుగు అర్థం చేసుకోగలను కానీ, చక్కని తెలుగు మాట్లాడలేనన్నారు. తెలుగు మాట్లాడడం రానందుకు బాధగా ఉందని గవర్నర్ అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్న రాష్ట్రంలో, దేశంలో అందరికి తెలుగు అవసరమన్నారు. మరో విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయి మాట్లాడుతూ ఏ జాతి భాషను, సంస్కృతిని నిర్లక్ష్యం చేస్తుందో ఆ జాతి అంతరించిపోతుందని గాంధీజీ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. అమ్మ భాష నేర్చుకోవడం అమ్మ పొత్తిళ్ల నుంచే పిల్లలకు ప్రారంభం అవుతుందని, అందువల్ల అమ్మ భాష పరిరక్షణకు అమ్మలే నడుం కట్టాలని కోరారు. మరో విశిష్ట అతిథి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ యువత వైజ్ఞానికంగా అభివృద్ధి చెందినప్పటికి తమ మాతృ భాషను సంస్కృతిని మర్చిపోతే నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఏ సమాజం తమ మూలాలను మర్చిపోతుందో ఆ సమాజం పతనం కాక తప్పదన్నారు. ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం కూడా ప్రతి ఏడాది జిల్లాకో ప్రాంతంలో నిర్వహించి, అందరూ పాల్గొనేలా చూడాలని ప్రభుత్వానికి సూచించారు. సినీ నటుడు అలీ మాట్లాడుతూ తెలుగు గడ్డ తమకు సాయం చేసిన వారి రుణం ఉంచుకోదని అందుకు సర్ ఆర్థర్ కాటన్‌కు మన ప్రాంతంలో కనిపించే విగ్రహాలే నిదర్శనమన్నారు. ప్రేమ, అనురాగం, అప్యాయత, అభిమానం చూడాలంటే ఈ గడ్డ మీదే ఉం టుందన్నారు. సినీ గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు మహాసభలను ఆత్మీ యంగా నిర్వహించారని, ఇది ఎందరికో స్ఫూర్తికావాలన్నారు. గ్రామగ్రామాన తెలుగు భాష విరా జిల్లాలి, సంప్రదాయ సంగీతం విని పించాలని ఆకాంక్షించారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యాన్ని వివరిస్తూ ఆలపించిన గేయానికి కరతాళ ధ్వనులు మిన్నంటాయి.

పూర్ణకుంభ పురస్కారాలు...

సినీ నటుడు అలీ, దివంగత నటుడు కృష్ణంరాజు సతీమణి ఉప్పలపాటి శ్యామల, కూచిపూడి నృత్యంలో వేదాంతం రాధేశ్యాంకు పూర్ణకుంభ పురస్కారాలను గవర్నర్ లా గణేశన్ అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు గురించి గజల్ శ్రీనివాస్ వివరిస్తున్న సమయంలో శ్యామలాకృష్ణంరాజు భావోద్వేగానికి లోనయ్యారు. అలాగే తెలుగు భాష పరిరక్షించేందుకు తాను నిర్వహిస్తున్న ఈ సభలు కోసం గత రెండేళ్లుగా ఆదిభిక్షువుగా మారానని గజల్ శ్రీనివాస్ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జక్కంపూడి రాజా, పుప్పాల శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఐవీ రావు, సినీ నటుడు గౌతంరాజు, విశ్రాంత న్యాయమూర్తి గ్రంధి భవానీప్రసాద్, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, కలికివాయి సుజాతారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు ఎల్లలు లేవు

రాజానగరం/దివాన్‌చెరువు, జనవరి 7: తెలుగు భాషకు ఎల్లలు లేవని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వేంకట శేషసాయి అన్నారు. అంతర్జాతీయ తెలుగు మహా సభల్లో భాగంగా గిడుగు రామ్మూర్తి వేదికపై మాతృభాష ఉనికి, కర్తవ్యాలు, తెలుగు భాష, మనో విజ్ఞాన శాస్త్ర సదస్సు ఆదివారం నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను ఈ సభల ద్వారా స్ఫూర్తి పొందేందుకు ఉపన్యాసాలు విని ఆనందించడానికి వచ్చానన్నారు. దాదాపు వందేళ్ల క్రితమే ఆంధ్ర మహాసభ తెలంగాణాలోని జోగిపేటలో పుట్టిందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఇండియా వ్యవస్థాపకులు కమలాకర్ రచించిన 99వ పుస్తకాన్ని, చారిత్రక పరిశోధకులు ర్యాలి ప్రసాద్ సంకలనం చేసిన పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. రాష్ట్ర పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్రకుమార్, నన్నయ వర్సిటీ తెలుగు శాఖ సహాయాచార్యులు తరపట్ల సత్యనారాయణ, ఆంధ్ర సారస్వత పరిషత్ ముఖ్య సంచాలకులు కేశిరాజు రాంప్రసాద్, పీపీఏఐ రాష్ట్ర అధ్యక్షుడు వి.జనార్ధనం తదితరులు పాల్గొన్నారు.



సినీ నటుడు అలీని పూర్ణకుంభ పురస్కారంతో సత్కరిస్తున్న గవర్నర్



సినీ హీరో కృష్ణంరాజు భార్య శ్యామలకు పూర్ణకుంభ పురస్కారం ప్రదానం



సభలో మాట్లాడుతున్న జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు

సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు

సామర్లకోట, జనవరి 7: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని రైలు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ సెక్షన్ పరిధిలో సామర్లకోట మీదుగా ఐదు సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడపనున్నట్లు రైల్వే ఉన్నతాధికారి కార్యాలయం నుంచి సమాచారం అందింది. ఈ మేరకు సామర్లకోట రైల్వే ఉన్నతాధికారి నుంచి ఆంధ్రజ్యోతి సమాచారాన్ని సేకరించింది. 07066 నంబరు గల సికింద్రాబాద్-కాకినాడ మధ్య రాకపోకలు సాగించే సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10 తేదీ బుధవారం ఒక ట్రిప్ బయలుదేరనుంది. ఈ రైలు బుధవారం సికింద్రాబాద్‌లో రాత్రి 7.00 గంటలకు బయలుదేరి పగిడిపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, భీమవరం, తణుకు, నిడదవోలు మీదుగా రాజమండ్రికి గురువారం తెల్లవారుజామున 5.15 నిమిషాలకు చేరుకుని కాకినాడకు ఉదయం 7.10కి చేరుతుంది. 07067 నంబరు గల కాకినాడ-సికింద్రాబాద్ మధ్య సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు గురువారం జనవరి 11 తేదీ రాత్రి 9.00కి బయలుదేరి, సామర్లకోటకు 9.20కి చేరుకుంటుంది. రాజమండ్రికి 10.10కి చేరుకుంటుంది. నిడదవోలు, తణుకు, భీమవరం, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, పగిడిపల్లి మీదుగా సికింద్రాబాద్‌కు శుక్రవారం ఉదయం 8.50కు చేరుతుంది. 07251 నంబరు గల సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ-తిరుపతి మధ్య జనవరి 13న శనివారం సాయంత్రం కాకినాడలో సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరుతుంది. సామర్లకోటకు 5.25కి చేరుకుంటుంది. రాజమండ్రికి రాత్రి 6.20కి చేరుకుంటుంది. నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా తిరుపతికి ఆదివారం తెల్లవారుజామున 4.30కి చేరుతుంది. 07250 నంబరు గల సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్-కాకినాడల మధ్య జరి 17న బుధవారం సాయంత్రం 6.05 గంటలకు సికింద్రాబాద్‌లో బయలు దేరనుంది. పగిడిపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలుల మీదుగా రాజ మండ్రికి అర్ధరాత్రి 2.40కి చేరుతుంది., సామర్లకోటకు తెల్లవారుజామున 3.35కి చేరుకుని కాకినాడకు గురువారం తెల్లవారుజామున 4 గంటలకు చేరుకుంటుంది. 07253 నంబరు గల సంక్రాంతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు కాకినాడ-సికింద్రాబాద్ మధ్య జనవరి 16న మంగళవారం సాయంత్రం 5.10కు కాకినాడలో బయలు దేరుతుంది. సామర్లకోటకు సాయంత్రం 5.25కి చేరుకుని, రాజమండ్రి రాత్రి 6.20కి చేరుకుంటుంది., నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, పగిడిపల్లి మీదుగా సికింద్రా బాద్‌కు బుధవారం తెల్లవారుజామున 5.20కి చేరు కుంటుంది. మరిన్ని వివరాలకు, రైలు రిజర్వేషన్ టిక్కెట్లకు సమీప రైల్వే స్టేషన్ బుకింగ్ కార్యాలయాల వద్ద సంప్ర దించాలని రైల్వే ఉన్నతాధికారి అందించిన సమాచారంలో తెలిపారు.

యానాం ప్రజా ఉత్సవాలు అదుర్స్



ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శన

యానాం, జనవరి 7: యానాం జీఎంసీ బాలయోగి క్రీడా మైదానంలో ఫల, పుష్ప ప్రద ర్శన కొనసాగుతోంది. ప్రజా ఉత్సవాలను పురస్కరించుకుని ఈ ప్రదర్శనను నిర్వ హిస్తున్నారు. మూడు రోజులపాటు జరిగే ఫలపుష్ప ప్రదర్శన సోమవారం రాత్రితో ముగు స్తుంది. తూర్పుగోదావరి జిల్లాలోని కడియం, రాజమండ్రి, బెంగళూరు ప్రాంతాల నుంచే కాకుండా యానాం వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతులు ప్రదర్శనలో ఉంచారు. ఇవే కాకుండా వివిధ రకాల ఆకృతులతో బొకేలు, డ్రై ఫ్లవర్ బొకేలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రాంగణంలో వివిధ రకాల కాయగూరలు, పూల మొక్కలు చెట్లను ఉంచారు. సుమారు యాభైకి పైగా వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు. వివిధ జాతుల దేశ విదేశీ పుష్పాలు ఒకే చోట కనబడడంతో పూల ప్రేమికులు మంత్రముగ్ధులయ్యారు.

సందడే..సందడి

యానాంలో జరుగుతున్న 20వ యానాం ప్రజా ఉత్సవాల్లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారుల నృత్యాలతో యానాం బాలయోగి క్రీడా మైదానం సందడిగా మారింది. యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ, పుదుచ్చేరి పర్యాటక శాఖ సంయక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రజా ఉత్సవాలలో రెండో రోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్థానిక కళాకారుల ప్రత్యేక నృత్య ప్రదర్శన, ఫ్యాషన్ షో అలరించాయి. ముఖ్యంగా విశాఖపట్నానికి చెందిన విక్టరీ ఈవెంట్ మేకర్స్ మేడిది విక్టర్, హైదరాబాద్‌కు చెందిన ఆర్ ఫ్యాక్టర్స్ అధినేత వీఎస్ రాజు ఆధ్వర్యంలో కలకత్తా కళాకారుల నృత్య ప్రదర్శన, ఫ్యాషన్‌షో, మధురైకి చెందిన ట్విన్ జగ్లర్ అశోక్, ఆనంద్ స్కిల్‌షో, రాజమండ్రి గోకవరానికి చెందిన మాల్‌మస్తీ ప్రత్యేక అడ్వంచర్ షో, జెట్టీ మూవీ ఫేమ్ అనుష్ సినీ డ్యాన్స్, మణిపూరి క్లాసికల్ నృత్య ప్రదర్శన చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలను పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పర్యవేక్షించారు. ఎస్పీ రఘునాయగం ఆధ్వర్యంలో సీఐ షణ్ముగం బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం, మున్సిపల్ కమిషనర్ ఆరుల్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.



ఫ్యాషన్ షో



డ్యాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్న దృశ్యం

క్రైస్తవులు, దళితులు వైసీపీకి ఓటేయకూడదు

కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం



మాట్లాడుతున్న జేడీ శీలం

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 7: 'మణిపూర్‌లో హీనమైన సంఘటనలు జరుగుతుంటే పార్లమెంట్‌లో వైసీపీ ఎంపీ ఒక్కరు కూడా ఎందుకు మాట్లాడలేకపోయారు. నా దళితులు, నా బడుగు వర్గాలు, నా అన్నలు, నా క్రైస్తవులు అన్న వారంతా ఏమయ్యారు. క్రైస్తవులు, దళితులు ఈ రోజు వైసీపీకి ఓటు వెయ్యకూడదు' అని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జేడీ శీలం అన్నారు. రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సమాలోచన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలతోపాటు సీపీఐ, ఆమ్ ఆద్మీ, రిపబ్లికన్ పార్టీ, పలు ప్రజాసంఘాలు, కుల సంఘాలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేడీ శీలం మాట్లాడుతూ బీజేపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ కావాలి అని కోరుకునే అన్నివర్గాల వారితో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇండియా కూటమి తరహాలో రాష్ట్రంలోనూ కూటమి ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. బీజేపీ పాలనలో రాజ్యాంగపరమైన పాలన సాగడంలేదని, అంబేడ్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడు గ్యారంటీలు అమలు చేస్తామని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడంతోపాటు అమరావతిలో రాజధాని నిర్మిస్తామని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ రక్షించుకుంటామని, ప్రత్యేక హోదా ఇస్తామని పేర్కొన్నారు. రాయలసీమ, ఉత్తర కోస్తాకు ప్రత్యేక ప్యాకేజీలు, బీసీలు, దళితులకు ప్రత్యేక మేనిఫెస్టో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లోకి షర్మిలరాకతో ఉత్సాహం పెరిగిందని ఆయన అన్నారు. జాతీయ న్యాయవాదుల సంఘం నాయకుడు ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు దళితుల హక్కులను హరిస్తున్నాయని, బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ సామాజిక సమాలోచన సమావేశాలు నిర్వహించడం మంచి ఆలోచన అని అన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక, దళిత వ్యతిరేక విధానాలపై బీజేపీయేతర శక్తులన్నీ ఏకం కావాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సాకే శంకర్, రాష్ట్ర నాయకులు శ్రీపతి ప్రకాష్, కొరివి వినయ్‌కుమార్ మాట్లాడారు. సమావేశంలో తాళ్లూరి విజయ్‌కుమార్, ముళ్ల మాధవ్, ఆకుల భాగ్యలక్ష్మి, మార్టిన్ లూథర్, రఫీయుల్లా బేగ్, అజాం బేగ్ మహ్మద్, దళిత నాయకులు సానబోయిన రామారావు, నక్కా వెంకటరత్నం, కేకే సంజీవరావు, గంధం బాబ్జి, వడయార్ పాల్గొన్నారు.

మొగళ్లమూరులో అంబేడ్కర్ విగ్రహం తొలగింపు: ఉద్రిక్తత



విగ్రహం తొలగింపుతో ఆందోళన నిర్వహిస్తున్న మహిళలు

అల్లవరం, జనవరి 7: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం మొగళ్లమూరు బస్టాప్ వద్ద దళితులు ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని పోలీసులు తొలగించడంతో ఉద్రిక్తత తలెత్తింది. విగ్రహం తొలగించిన ప్రాంతంలో సుమారు 12 గంటల పాటు ధర్నా నిర్వహించి ఆందోళనకు దిగారు. ఆదివారం తెల్లవారుజామున అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన సమాచారంతో పోలీసులు ఆ విగ్రహాన్ని తొలగించి పంచాయతీ కార్యాలయంలో ఉంచారు. దీంతో పోలీసులు మోహరించారు. మాజీ ఎంపీపీ కొనుకు బాపూజీ, నాతి శ్రీనివాసరావు, సాధనాల వెంకట్రావు, చింతా రామకృష్ణ, గూటం సత్యనారాయణ, చింతా భాస్కరరావుతోపాటు దళిత నాయకులు మహిళలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. గతంలో విగ్రహం ఏర్పాటులో వివాదాలు ఉన్నాయి. మొగళ్లమూరులో ఎంపీ చింతా అనురాధ స్వగృహం వద్ద డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్, రూరల్ సీఐ పి.వీరబాబు సాధనాల వెంకట్రావు, గెడ్డం సురేష్‌బాబు, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, కొనుకు బాపూజీ తదితరులు జరిపిన చర్చలు కొలిక్కిరాలేదు. అంబేడ్కర్ విగ్రహాన్ని అక్కడే పెట్టాలని దళితులు డిమాండ్ చేశారు. శాంతి భద్రతలు సమస్యలు వస్తాయని సామరస్యంగా ఉండాలని డీఎస్పీ అంబికాప్రసాద్ సూచించారు. తహసీల్దారు ఎన్ఎస్ఎస్ ప్రసాద్, ఎస్ఐలు జి.హరీష్‌కుమార్, జి.వెంకటేశ్వరరావు, దేవసుధ, జి.నాగేశ్వరరావులతో పోలీసు బలగాలు ఆ ప్రాంతంలోకి మోహరించాయి. దళితులు ఎట్టి పరిస్థితుల్లో విగ్రహం పెట్టాలని హుకుం జారీచేశారు. చివరకు ఆదివారం రాత్రి 7.45లకు తొలగించిన స్థలంలో ఎంపీ చింతా అనురాధ, డీఎస్పీ ఎం.అంబికాప్రసాద్, నాయకుల సమక్షంలో ప్రతిష్ఠించి ముసుగువేశారు. సుమారు 12 గంటల పాటు కొనసాగిన దళితుల ఆందోళనకు తాత్కాలికంగా తెరపడింది.

'రా కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేయాలి

కాకినాడ సిటీ, జనవరి 7: కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని నియోజకవర్గంలో ఈ నెల 10న జరగబోయే చంద్రబాబునాయుడు 'రా కదలిరా' బహిరంగ సభను విజయవంతం చేయాలని కాకినాడ రూరల్ నియోజకవర్గం కార్యక్రమ పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్సీ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో రూరల్ ముఖ్య నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, జనసేన ఇన్‌చార్జి పంతం నానాజీ, రూరల్ నియోజకవర్గ అబ్జర్వర్ కుడిపూడి సత్తిబాబు, రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్, పార్లమెంట్ ప్రధాన కార్య దర్శి పెంకే శ్రీనివాసబాబా, కాకినాడ రూరల్ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, కాలా సత్తిబాబు, డీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.



అమలాపురంలో..

సందడిగా..

అమలాపురంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముత్యాల ముగ్గుల పోటీ



మాట్లాడుతున్న హరీష్‌బాలయోగి

అమలాపురం, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వ హిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్ణసీమ సుకేతన" ఆదివారం వైభవంగా జరిగాయి. జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీలకు లోకల్ స్పాన్సరర్‌గా జీఎం హరీష్ బాలయోగి వ్యవహరించారు. ఆంధ్రజ్యోతి యాడ్స్ మేనేజరు పి.కృష్ణారావు, సర్క్యులేషన్ మేనేజరు బి.గోపాలకృష్ణ, జిల్లా ఇన్‌చార్జి ఎ.వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు నగదు బహుమతులను స్పాన్సర్ హరీష్ బాలయోగి అందజేశారు. ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు, మరో ముగ్గురికి ప్రత్యేక కన్సొలేషన్ బహుమతులు అందజేయగా, పోటీల్లో పాల్గొన్న అందరికీ గిఫ్టులు అందజేశారు.

కాకినాడలో ఉత్సాహంగా..



మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్‌లో ముగ్గుల పోటీలు

కాకినాడ, జనవరి 7(ఆంధ్రజ్యోతి): కాకినాడలోని మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆదివారం "ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరా బ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు... పవర్డ్ బై ఎయిమ్స్ విద్యా సంస్థలు, బెంగళూరు... రియల్ పార్టనర్ స్వర్ణసీమ సుకేతన" వైభవంగా జరిగాయి. జిల్లాస్థాయిలో ఈ పోటీలకు లోకల్ స్పాన్సరర్‌గా సానా సతీష్ ఫౌండేషన్ వ్యవహరించింది. ఈ ముగ్గుల పోటీల్లో 52 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ మాజీ మేయర్లు, టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర పావని, జనసేన నేత పోలసపల్లి సరోజ హాజరయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి మంగేష్, బ్యూరో ఇన్‌చార్జి చుక్కా అప్పారావు అతిథులుగా హాజరయ్యారు. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా యాపిల్ స్కూల్ కరస్పాండెంట్ జ్యోతి శ్రీధర్, మరో న్యాయనిర్ణేతగా వైదేహి వ్యవహరించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు బహుమతులను సానా సతీష్ ఫౌండేషన్ తరఫున అతిథులు అందజేశారు. ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు, మిగిలిన వారందరికీ గిఫ్టులు అందించారు.

అలరించిన వేదగోష్ఠి



వేదగోష్ఠి నిర్వహిస్తున్న పండితులు

అనపర్తి, జనవరి 7: అనపర్తిలోని ఉమా రామ లింగేశ్వర వేదశాస్త్ర పరిషత్ 31వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం అనపర్తిలోని టీటీడీ కల్యాణ మండపంలో వేదగోష్ఠి నిర్వహించారు. ఉభయగోదావరి జిల్లాల నుంచి తరలివచ్చిన 12 మంది వేద పండితుల వేద మంత్రోచ్చరణలతో ప్రాంగణం మార్మోగింది. వేద పండితుడు రెడ్డి సురేషశర్మ మాట్లాడుతూ వేదం అణువణువున నాదం అన్నట్లుగా వేద ఘోష స్వస్తితో లోక కల్యాణం కోసం నిర్వహించే ఇలాంటి వేద శాస్త్ర పరిషత్ సభలు ప్రకృతి వైపరీత్యాలను అదుపు చేసేందుకు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. అనంతరం వేద పండితులను యువ పారిశ్రామికవేత్తలు నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి, నల్లమిల్లి వెంకటరామారెడ్డి సోదరులు వేద పండితులకు నూతన వస్త్రాలను, దక్షిణ తాంబూలాలను అందించి సత్కరించారు. మారెళ్ల గంగరాజుశర్మ, రెడ్డి రామ్మోహనరావు, మేడపాటి చెల్లారెడ్డి, కర్రి సాంబశివరెడ్డి, తమలంపూడి చినఆదిరెడ్డి, వీవీఎస్ సూర్యనారాయణ, కొవ్వూరి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వరలయ సుధా వాయిద్య సమ్మేళనం

అనపర్తిలోని శారదా సంగీత కళా సమితి ఆధ్వర్యంలో స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌కు చెందిన పెరవలి విజయభాస్కర్ బృందం నిర్వహించిన స్వరలయ సుధా వాయిద్య సమ్మేళనం అలరించింది. అనంతరం సమితి ప్రతినిధులు బృంద ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని వెంకట రమణమ్మ ఆధ్యాత్మిక ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివేకానంద సీడ్స్ చైర్మన్ సత్తి జనార్ధనరెడ్డి, వీవీఆర్ సుబ్రహ్మణ్యం, కొవ్వూరి రామారెడ్డి, మేడపాటి చెల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుడికి ప్రత్యేక పూజలు

అన్నవరం, జనవరి 7: రత్నగిరిపై కొలువుదీరిన సత్యదేవుడి సన్నిధిలో ఆదివారం పలువురు ప్రముఖులు స్వామిని దర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. స్వామిని దర్శించిన వారిలో కేరళ హైకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ మంజుల చెల్లూరు, మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, శ్రీశైలం దేవస్థానం ఈవో జి.పెద్దిరాజు తదితరులు వేర్వేరుగా స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ పీఆర్వో దామెర కృష్ణారావు తదితరులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.

లోవ దేవస్థానం కిటకిట



దర్శించుకుంటున్న భక్తులు

తుని రూరల్,జనవరి7: తలుపులమ్మ లోవ దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. తల్లి దర్శనార్థం ప్రత్యేక క్యూలైన్‌లో బారులు తీరిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రాంగణంలో గల వసతి గదులు, ఆరుబయట వంట షెడ్డుల్లో సేదదీరి కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. ఆలయాల్లో వివిధ విభాగాల నుంచి రూ.1.66 లక్షల ఆదాయం సమకూరినట్లు ఈవో విశ్వనాథరాజు తెలిపారు.

యల్లవరం సమీపంలో చిరుత సంచారం

భయం గుప్పిట్లో గిరిజనం

అడ్డతీగల, జనవరి7: అల్లూరి జిల్లా అడ్డతీగల మండలం యల్లవరం సమీపంలో చిరుత సంచారం ఆదివారం కలకలం రేపింది. యల్లవరం చెరువు సమీపంలో చిరుత ఓ శునకంపై దాడి చేయడంతో పరిసర ప్రాంతంలో ఉన్న స్థానికులు కేకలు వేయడంతో చిరుత అటువైపుగా ఉన్న కొండపైకి పరుగులు తీసిందని ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపారు. దీనిపై అడ్డతీగల అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అటవీ అధికారులు చిరుత పులిగా నిర్ధారించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారి సాహెంషా సూచించారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

•అమలాపురం •పి.గన్నవరం •రాజోలు •ముమ్మిడివరం •కొత్తపేట •మండపేట •రామచంద్రపురం

కొల్లూరికి విశిష్ట సేవా పురస్కారం

అమలాపురం టౌన్, జనవరి 7: ప్రముఖ కవి, డాక్టర్ ఎస్ఆర్ఎస్ కొల్లూరికి శ్రీరాజరాజనరేంద్ర విశిష్ట సేవా పురస్కారాన్ని గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ మానవేంద్రరాయ్, సినీ నటుడు గౌతంరాజు అందజేశారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో భాగంగా డాక్టర్ కొల్లూరికి విశిష్ట సేవా పురస్కారం అందించారు. ఆయన్ను సినీ పాటల రచయిత భాస్కరభట్ల రవికుమార్, అధికార భాషాసంఘం రాష్ట్రసభ్యుడు కత్తి వెంకటేశ్వర్లు అభినందించారు.

వాసవీక్లబ్ గోల్డెన్ వనిత ఆధ్వర్యంలో బహుమతులు



వాసవీ క్లబ్ గోల్డెన్ వనిత ఆధ్వర్యంలో కన్సొలేషన్ బహుమతులను అందజేస్తున్న హరీష్‌మాధుర్

అమలాపురం టౌన్, జనవరి 7: ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన మరో ముగ్గురికి అమలాపురం వాసవి క్లబ్ గోల్డెన్ వనిత ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. గోల్డెన్ వనిత అధ్యక్షురాలు బచ్చు పార్వతి, కార్యదర్శి చెన్న వెంకటలక్ష్మి, కోశాధికారి కంచర్ల రాధతో పాటు అంతర్జాతీయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు యెందూరి సీతామహాలక్ష్మి, నూలు వరలక్ష్మి ముగ్గుల పోటీని పరిశీలించిన అనంతరం ముగ్గురికి కన్సొలేషన్ బహుమతులు ప్రకటించారు. రాజోలుకు చెందిన ఆర్.వరలక్ష్మి, ముక్తేశ్వరానికి చెందిన జి.పూజిత, అంబాజీపేటకు చెందిన టి.ప్రియమల్లికలకు కన్సొలేషన్ బహుమతులను టీడీపీ అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి గంటి హరీష్‌మాధుర్ అందజేశారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

ఆత్రేయపురం, జనవరి 7: ర్యాలి హైస్కూల్లో సాంగ్ ఆఫ్ జాయ్ స్కూల్ డైరెక్టర్ జైపాల్ సౌజన్యంతో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. 26మండలాల నుంచి హాజరైన 52టీమ్‌లు ప్రతిభ చాటాయి. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, మొహిద్దీన్, రాష్ట్ర నాయకులు స్టాలిన్, రవికుమార్, సత్యనారాయణ, జ్యోతిబసు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, అబ్బులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు రూ.50,116 విరాళం

ఆత్రేయపురం, జనవరి 7: ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో అన్నప్రసాద ట్రస్టుకు గుడివాడకు చెందిన ఎం.రామప్రసాద్-విజయలక్ష్మి దంపతులు పి.వరుణ్‌కుమార్ పేరున రూ.50,116 విరాళం సమర్పించారు. దాతకు ఈవో కృష్ణచైతన్య స్వామివారి చిత్రపటాన్ని అందచేశారు.

గురుకులంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పి.గన్నవరం, జనవరి 7: నరేంద్రపురం గురుకుల పాఠశాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్‌రాజు డిమాండ్ చేశారు. ఆదివారం పాఠశాలలోని బాత్రూమ్‌లు, మంచినీటి కుళాయిలు, విద్యుదీకరణ, ఆట స్థలాలను పరిశీలించారు. బాత్రూమ్ తలుపులు సరిగ్గా పని చేయట్లేదని, కుళాయిలు విరిగిపోయాయని, కరెంట్ లేక విద్యార్థులు చీకట్లో మగ్గిపోతున్నారని, సరైన ఆట స్థలం కూడాలేదని సునీల్ ఆరోపించారు. ఈసమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట యల్లిమిల్లి నాగేంద్ర, నిమ్మకాయల శేషు, కట్టా ప్రభాకర్, పెంద్ర రమేష్, మట్టపర్తి రామకృష్ణ, నక్కా సత్యనారాయణ ఉన్నారు.

వీరేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు

ఐ.పోలవరం, జనవరి 7: మురమళ్ళ వీరేశ్వరాలయంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ఆదివారం పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ చైర్మన్ పెన్మెత్స వాసురాజు, ఈవో మాచిరాజు లక్ష్మీనారాయణ ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ప్రధాన అర్చకుడు యనమండ్ర సుబ్బారావు ఆయనకు దర్శనం కల్పించారు. దుశ్శాలువాతో సత్కరించి, ప్రసాదం అందించారు.

గోగన్నమఠంలో ఉచిత వైద్య శిబిరం

మామిడికుదురు, జనవరి 7: గోగన్నమఠంలో భూపతిరాజు భరత్‌వర్మ స్మారకార్థం ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త, యూరిన్ పరీక్షలతో పాటు ఈసీజీ తీశారు. ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూపతిరాజు సాయిబాబురాజు, వైస్ ఎంపీపీ భూపతిరాజు లక్ష్మీ, భూపతిరాజు సత్తిబాబురాజు, వైద్యులు భూపతిరాజు అశోక్‌వర్మ, ప్రసాదరాజు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీలు





అమలాపురం టౌన్, జనవరి 7: అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' ముత్యాల పోటీలు ఉత్సాహంగా సాగాయి. కన్సొలేషన్ తొలి కేటగిరీలో ములికి నాగలక్ష్మి (చింతలపల్లి), వి.సావిత్రి (రావులపాలెం), పి.అరుణకుమారి (అమలాపురం), రెండో కేటగిరీలో ఎ.సంధ్యారాణి (అమలాపురం), జి.మీనాక్షి (అమలాపురం), ఎస్.దేవి (అమలాపురం) బహుమతులు అందుకున్నారు. లోగో వేసిన జి.ప్రవల్లిక (బండారులంక) ప్రత్యేక బహుమతి దక్కించుకుంది.

అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగం అప్రజాస్వామికం







అమలాపురంలో మాట్లాడుతున్న ఆర్పీఐ జాతీయ కార్యదర్శి లోక్, మండపేటలో ఎస్మా ప్రయోగ ప్రతులను దహనం చేస్తున్న అంగన్‌వాడీలు, కొత్తపేట: అంగన్‌వాడీ వర్కర్లకు మద్దతుగా టీడీపీ నేతల నిరసన

- ఆర్పీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీబీ లోక్
- కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

అమలాపురం టౌన్, జనవరి 7: న్యాయమైన డిమాండ్ల కోసం27రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అప్రజాస్వామికమని ఆర్పీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీబీ లోక్ విమర్శించారు. అమలాపురం కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీలు శనివారం ప్రారంభించిన 24గంటల నిరాహార దీక్షను సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా నాయకులు గుదే దుర్గాప్రసాద్, నూకల బలరామ్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఆదివారం ఉదయం రెండో రోజు అంగన్‌వాడీలు 24గంటల నిరాహార దీక్ష చేపట్టగా లోక్‌తో పాటు ప్రముఖ న్యాయవాది పినిపే రాధాకృష్ణ, పెనుమాల చిట్టిబాబు శిబిరాన్ని ప్రారంభించారు. కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెంకే వెంకటేశ్వరరావు, ఎంటీవీ సుబ్బారావు ఆరోపించారు. అంగన్‌వాడీల సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండు చేశారు. దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి సందర్శించి సంఘీభావం తెలిపారు. రెండో రోజు దీక్షలో బండి వెంకటలక్ష్మి, ఎస్.అన్నపూర్ణ, కేవీ లక్ష్మి, ఎం.స్వర్ణలత, వి.త్రివేణి, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: అంగన్‌వాడీల నిరవధిక సమ్మె ఆదివారంతో 27వ రోజుకు చేరుకుంది. ముమ్మిడివరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు సీడీపీవో కార్యాలయం ఎదుట ఏర్పాటుచేసిన దీక్షా శిబిరంలో జాతీయ పతాక రంగు రూపంలో చీరలు కట్టుకుని మధ్యలో భరతమాత వేషధారణలో చిన్నారితో నిరసన తెలిపారు. రహదారిపై ఎస్మా జీవో నంబరు 2 ప్రతులను దహనం చేశారు. జీవోకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కార్మికుల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తుందని, ప్రభుత్వ వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఎస్.దుర్గామహేశ్వరి, ఎం.జయలక్ష్మి, వి.తలుపులమ్మ, జి.శ్రీదేవి, సత్యవతి, టి.శ్రీదేవి, అరుణకుమారి, విజయకుమారి, ఎస్.కనకదుర్గ, నాగరత్నం,సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

రామచంద్రపురం: జీవో నెంబరు 2 ప్రతులను అంగన్వాడీలు దహనం చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆదివారం 27వ రోజు దీక్షలను సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అంగన్వాడీలపై ఎస్మా ప్రయోగించినా, మరో చట్టం ప్రయోగించినా అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం, వి.వీరలక్ష్మి, సూర్యకుమారి, విజయలక్ష్మి, లక్ష్మీరత్నం పాల్గొన్నారు.

మండపేట: సీఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి, డిమాండ్లు తీర్చాలని సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ఎస్మా ప్రయోగించడం పాశవిక చర్య అని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం వేగుళ్ల సందర్శించి సంఘీభావం ప్రకటించారు. అంగన్‌వాడీలు, పారిశుధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుండా జాప్యం చేయడం సరికాదన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, అల్లూరి రామకృష్ణచౌదరి తదితరులు ఉన్నారు.

కొత్తపేట: ఆదివారం 27వ రోజు అంగన్‌వాడీలు దీక్ష కొనసాగించేందుకు వీలు లేకుండా అధికారులు మండల పరిషత్ ప్రాంగణ గేట్లకు తాళాలు వేసి అడ్డంకులు సృష్టించారు. అయినప్పటికి అంగన్‌వాడీలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా దీక్షను ఆపేదిలేదంటూ ప్రాంగణం బయట బైఠాయించి ఆందోళనను కొనసాగించారు. అంగన్‌వాడీల ఆందోళనలో భాగస్వాములయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చిరు ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించి భయపెట్టడం ఎంత వరకూ సమజసమని టీడీపీ నేతలు ప్రశ్నించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టీడీపీ నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, బూసి జయలక్ష్మిభాస్కరరావు, మిద్దె ఆదినారాయణ, వాసంశెట్టి సత్యనారాయణ, కరెళ్ళ ప్రసాద్, అన్యం మునేశ్వరరావు, సీతారామరాజు, సలాది రవి, ఏ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ర్యాలీ

అంబాజీపేట, జనవరి 7: ఏపీలో జగన్ మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆదివారం ఆటో కార్మికులు స్థానిక సెంటర్‌లో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మండలంలో 200మంది ఆటోలు నడుపుకుని జీవిస్తున్నారని, వారి బతుకులతో ఆటలు ఆడుకోవద్దని ప్రభుత్వానికి సూచించారు. జగన్ ఉచిత బస్సు నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆటోలతో ర్యాలీగా చలో అమలాపురం చేరుకున్నారు.

ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

మామిడికుదురు, జనవరి 7: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండు చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పాశర్లపూడి కొండాలమ్మ సెంటర్‌లో ఆదివారం ధర్నా చేశారు. మండలంలోని ఆరు యూనియన్లకు చెందిన ఆటో కార్మికులు ర్యాలీగా కొండాలమ్మ చింత వరకు చేరుకుని అక్కడ నిరసన తెలిపారు. కార్యక్రమంలో వివిధ ఆటో యూనియన్ల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి

అంబాజీపేట, జనవరి 7: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు సూచించారు. అంబాజీపేటలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావును పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీ ముత్తాబత్తుల ప్రశాంత్, నాయకులు కొర్లపాటి కోటబాబు, ఉందుర్తి నాగబాబు, రాయుడు కృష్ణమహేష్, సర్పంచ్ కాండ్రేగుల శ్రీనివాసరావు, వాసం శెట్టి పెదబాబు, మట్టా వెంకటేశ్వరరావు, వెన్నపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వను బాగు చేసుకున్నారు

మామిడికుదురు, జనవరి 7: గుర్రపుడెక్క, చెత్తా వ్యర్థాలతో నిండిపోయిన నగరంలోని గుర్రాలచెరువు పంట కాల్వను రైతులు స్వచ్ఛందంగా ఆదివారం బాగు చేసుకున్నారు. పలుసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. రైతులు స్వచ్ఛందంగా ప్రొక్లెయిన్ ఏర్పాటు చేసుకుని కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించుకుని సమస్యను వారే పరిష్కరించుకున్నారు.శివారు ప్రాంతాలకు అవసరమైన సాగునీరంది సమస్య తీరందన్రైతులు పేర్కొంటున్నారు.

సీసీ రహదారికి శంకుస్థాపన

ఉప్పలగుప్తం, జనవరి 7: విలసవిల్లి బాలయోగి వారధి సమీపంలో రూ.10లక్షల గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించే సీసీ రహదారికి ఆదివారం సర్పంచ్ సలాది ఊర్మిళాసతీష్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సలాది సతీష్, ఆశపు బుజ్జి,దుక్కిపాటి నాగరాజు, బళ్ళ నాగసతీష్, ఉంగరాల నాగేశ్వరరావు, దాసరి శర్మ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె

ముమ్మిడివరం, జనవరి 7: డిమాండ్లు పరిష్కారం కోరుతూ సమగ్రశిక్షా ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారంతో 19వ రోజుకు చేరుకుంది. ముమ్మిడివ రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట సమగ్రశిక్షా ప్రాజెక్టు ఉద్యోగులు ఆదివారం నాటి దీక్షా శిబిరంలో పిల్లాపాపలు, కుటుంబ సభ్యులతో పాల్గొ న్నారు. ఎస్టీయూ, యూటీఎఫ్, ఉపాధ్యాయ సంఘాలు, ఎంఈవో అసోసి యేషన్, జీహెచ్ఎం అసోసియేషన్, పీడీ, పీఈటీ అసోసియేషన్, అంగన్‌వాడీ యూనియన్, కార్మిక సంఘాలు, సీఐటీయూ నాయకులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే వారకు సమ్మె విరమించేది లేదని వారు పేర్కొన్నారు. శిబిరంలో సీఆర్పీ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనుబాబు, జిల్లా కార్యదర్శి ఎస్.వెం కట్, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్ అధ్యక్షుడు కె.వెంక టేశ్వరరావు, ఐఈఆర్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, రిసోర్సు పర్సన్ల డివిజన్ అధ్యక్షుడు నాగన్న, కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, జిల్లాలోని సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

అంతర్వేది, జనవరి 7:సఖినేటిపల్లి, టేకిశెట్టిపాలెంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సర్పంచ్‌లు పోతు దేవిదుర్గ, ఉపసర్పంచ్ ఇందుకూరి రమేష్‌రాజు అధ్యక్షతన జరిగింది. ఈయాత్రలను మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అడబాల సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మాలే శ్రీనివాసనగేష్, కిసాన్‌మోర్చా డ్రైనేజీ సెల్ రాష్ట్ర కన్వీనర్ చెంపాటి శివరామకృష్ణంరాజు, పార్టీ మండల అధ్యక్షుడు పట్టాపు సూర్యప్రకాశరావు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు

అమలాపురం టౌన్, జనవరి 7: అమలాపురం భూపయ్య అగ్రహారంలోని లూయీ అంధుల పాఠశాలలో ఆదివారం లూయీ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీసూర్య ఫౌండేషన్ అధినేత కె.శ్రీనివాసవర్మ వేడుకలను ప్రారంభించారు. శ్రీరామాయణం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజు, మాజీ కౌన్సిలర్ వంటెద్దు వెంకన్నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ అన్యం రాంబాబు, జల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

పొర్లు దండాలతో పారిశుధ్య కార్మికుల నిరసన



ముమ్మిడివరం: పొర్లు దండాలతో నిరసన తెలుపుతున్న నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు

ముమ్మిడివరం, జనవరి 7: నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మెల ఆదివారంతో 13వ రోజుకు చేరుకుంది. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో వారంతా పొర్లు దండాలతో నిరసన తెలిపారు. విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు నిలుపుదల చేశారు. డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదన్నారు. సీఐటీయూ జిల్లా నాయకుడు జి.దుర్గాప్రసాద్, ఏఐటీయూసీ నాయకుడు శీలం వెంకటేశ్వరరావు, బి.విజయ్‌కుమార్, సమగ్రశిక్షా ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. ఎం.శ్రీనివాసరావు, ఎస్.అరుణకుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎస్.అజయ్‌కుమార్, ఎస్.వెంకటేష్, కాకి రాంబాబు, జి.లోవరాజు, ఎం.భార్గవ్, నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, ఎస్.రామరాజు,అర్జావతి,జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రామచంద్రపురం: సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వేర్వేరుగా మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాలు ఆదివారం ప్రారంభించారు. సీఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీసాల గోపి, ఎన్.వి.వి.సత్యనారాయణ, వడ్డాది తిరుమల రావు, పిల్లి గురమూర్తి, సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మెలో పిల్లి వెంకట్రావు, చేగొండి సుబ్బారావు, గుత్తుల తాతారావు, మేడిశెట్టి నాగ బాబు, భీమశంకర్, ముత్యాల నాగరాజు, జి.చిన అప్పారావు, మందపల్లి వినోద్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం టౌన్: సమస్యల పరిష్కారానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 12వ రోజుకు చేరుకుంది. సీఎం జగన్ పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. అసోసియేషన్ నాయకులు నిమ్మకాయల శ్రీనివాస్, తొమ్మండ్రు గోపీ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె శిబిరంలో కొప్పుల బాబి, బి.బాలకృష్ణ, ఎం.రమణ, ఆర్.సుబ్బలక్ష్మి, పి.సాయమ్మ, అనంతలక్ష్మి, తలుపులమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెడ్ యునైటెడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీ వద్ద ఏర్పాటుచేసిన మెడ్ యునైటెడ్ వారి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురం, జనవరి 7(ఆంధ్రజ్యోతి): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంయుక్త ఆధ్వర్యంలో అమలాపురంలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల ప్రాంగణం వద్ద మెడ్ యునైటెడ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కిమ్స్ ఎండీ కె.రవికిరణ్‌వర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మెడ్ యునైటెడ్ ఆసుపత్రి నుంచి ఈ శిబిరం ఏర్పాటుచేసి అక్కడికి వచ్చిన వారికి షుగర్, బీపీ పరీక్షలతో పాటు పొడవు నిర్ధారణ పరీక్షలుచేశారు. ఆసుపత్రి ఆధ్వర్యంలో రాయితీలకు సంబంధించిన కూపన్లురంగవల్లుల కార్యక్రమానికి హాజరైన వారికి, ముఖ్యంగా మహిళలకు అందించారు. ఒకవైపు ముగ్గుల పోటీ, మరోవైపు వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. కల్యాణ్, కిశోర్, శ్రావణి, కిరణ్, ఇంద్ర పాల్గొన్నారు.

బస్‌యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన వేగుళ్ల

మండపేట, జనవరి 7: రాష్ట్రంలో వైసీపీ అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పడకేసిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆరోపించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి ఏవిధంగా వెనుకబడిందో వివరించేందుకు టీడీపీ సారధ్యంలో చేపట్టే చంద్రన్న కార్మిక చైతన్య బస్‌యాత్ర గోడపత్రికను వేగుళ్ల ఆదివారం టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాదా ప్రసాదరావు సారధ్యంలో ఆవిష్కరించారు. శనివారం శ్రీకాకుళంలో బస్‌యాత్ర ప్రారంభమైందని ప్రసాదరావు తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, ఉంగరాల రాంబాబు, కపిలేశ్వరపురం సర్పంచ్ శాఖ శ్రీనివాస్, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు జె.సుర్యారావు, వల్లూరి నారాయణమూర్తి, నరిగిరి బాపనయ్య, పాలచర్ల శిరీష్‌పాల్గొన్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: హాయ్ నాన్న
వెంకటరమణ	: కపాలదీవి
శ్రీలలిత	: యానిమల్
శేఖర్ స్క్రీన్-1	: రాఘవరెడ్డి
శేఖర్ స్క్రీన్-2	: ఆక్వామెన్
రమా	: డెవిల్
గణపతి	: ఎక్స్‌ట్రార్డనరీ
వెంకటపద్మావతిస్క్రీన్-1	: సలార్
వెంకటపద్మావతి స్క్రీన్-2	: సలార్

'ఇసుక అక్రమాలపై నిగ్గుతేల్చాలి'

ఆలమూరు. జనవరి 7: ఎన్జీటీ ఆదేశాలు తుగ్గలోకి తొక్కి నదీ గర్భం గోదావరిలో భారీ వాహనాలతో పగలు, రేయి తేడాలేకుండా జరుగుతున్న ఇసుక అక్రమ తవ్వకాలపై నిగ్గుతేల్చాలని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ ఎన్నికల ముందు ఇళ్లపట్టాలు వితరణ పేరుతో ఓట్లు వేయించుకుని, ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల ముందు ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారని ఆయన వ్యాఖ్యానించారు. రాబోయేది టీడీపీ, జనసేన సంకీర్ణ ప్రభుత్వమేనని అన్నారు. జనసేన, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ అవినీతిపై నిగ్గుతేల్చి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో జనసేన నాయకులు సూరపురెడ్డి సత్య, సంగిత సుభాష్, తాళ్ల డేవిడ్, సలాది జేపీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే అధిక పింఛన్లు

మండపేట, జనవరి 7: టీడీపీ ప్రభుత్వ హయాంలో 7,335 కొత్త పింఛన్లు మంజూరు చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు 5,300 పింఛన్లు మాత్రమే మంజూరు చేసిందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పింఛన్లు ఎవరి హయాంలో ఎక్కువ ఇచ్చారో చర్చించేందుకు సిద్ధమా అంటూ ఆయన ఛాలెంజ్ విసిరారు. ఇప్పటి వరకు పెంచిన పింఛన్లు అందించిన దాఖలాలు లేవన్నారు. మాటల గారడి తప్ప వైసీపీ ప్రభుత్వం చేసిందేమిలేదన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధక్షుడు ఉంగరాల రాంబాబు, ఎ.రామకృష్ణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పశువుల శాల దగ్ధం

రాయవరం, జనవరి 7: చెల్లూరు శివారు అంజనేయనగర్‌లో శనివారం అర్ధరాత్రి చుండ్రు చిన్నరామన్న చెందిన పాశువులశాల దగ్ధమైంది. అలాగే గడ్డి వాము దగ్ధమైంది. తీవ్రంగా గాయపడ్డ పాడి గేదె, చూడి గేదె మృతిచెందాయి. రూ.2లక్షలు నష్టం ఏర్పడిందని బాధితుడు తెలిపారు.

కోడి పందేల శిబిరంపై దాడులు

ఆత్రేయపురం, జనవరి 7: అంకంపాలెం ఏటిగట్టు వద్ద కోడి పందేలు నిర్వహిస్తున్న స్థావరంపై ఎస్ఐ కిరణ్‌కుమార్ ఆదివారం తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కోడిపుంజు, నాలుగు కోడికత్తులు, నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఆత్రేయపురంలో పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని రూ.37,780 నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ చెప్పారు.

వ్యాపారులపై ఆంక్షలు సడలించాలి

ఉప్పలగుప్తం, జనవరి 7: లైటింగ్, సౌండ్ సిస్టమ్, టెంట్ సామగ్రి వ్యాపారులపై జాతరలు, ఉత్సవాల సమయంలో అధికారులు విధించే కఠిన ఆంక్షలు సడలించాలని టెంట్ హౌస్, లైటింగ్, సౌండ్ సిస్టమ్, జనరేటర్స్ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఆదివారం గొల్లవిల్లిలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు చప్పిడి దుర్గారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గాచిన్నా, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కట్టా వెంకటరమణ, ఎంపీటీసీ దేనిపాటి బాలమ్మ, కుంపట్ల సూర్యనారాయణ, చల్లా సత్యనారాయణ, సలాది ప్రసాద్, శీలం నాగు, ఎలిపే శ్రీను, బొక్కా సురేష్, కొంకి రత్నరాజు పాల్గొన్నారు.

బీసీల అభివృద్ధికి టీడీపీ కృషి

కపిలేశ్వరపురం, జనవరి 7: బీసీల అభ్యున్నతికి మొదటి నుంచి తెలుగుదేశం ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మాచరలో రెండో రోజు ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటీ- భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన టీడీపీ శ్రేణులతో కలిసి ఇంటింటా పర్యటించారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దుర్నీతిని, బీసీల పట్ల చూపిస్తున్న సవతితల్లి ప్రేమను ప్రతీఒక్కరూ గమనించి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. ప్రముఖ కాపు నాయకుడు చోడిశెట్టి గోపాలకృష్ణ గ్రామంలోని అనుచరులతో కలిసి ఎమ్మెల్యే వేగుళ్ల సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'విలువలతో కూడిన విద్యకు ప్రాధాన్యమివ్వాలి'



శ్రీషిర్డిసాయిలో మెలోడీ కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

ఆలమూరు, జనవరి 7: విద్యార్థులకు విద్యతో పాటు విలువలు నేర్పడానికి ప్రాధాన్యమివ్వాలని పలువురు వక్తలు సూచించారు. చెముడులంక శ్రీషిర్డిసాయి విద్యానికేతన్ 30వ వార్షికోత్సవం సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ ఉమారాణి ఆధ్వర్యంలో ఆదివారం 'మెలోడీ' కార్యక్రమం నిర్వహించారు. కోనసీమ జిల్లా డీఈవో ఎం.కమలకుమారి, అమలాపురం డీఎస్పీ అంబికాప్రసాద్, ప్రముఖ కవి నూజిళ్ల శ్రీనివాస్ ప్రసంగించారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. షిర్డిసాయి సంస్థల మూడు దశాబ్దాల ప్రగతి పుస్తకాలను ఆవిష్కరించారు. షిర్డిసాయి విద్యా సంస్థల డైరెక్టర్లు టి.శ్రీధర్, శ్రీవిద్య, మేఘన పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యదేవ వ్రతాలు

ద్రాక్షారామ, జనవరి 7: దనుర్మాస ఏకాదశి రోజున ద్రాక్షారామ భీమేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న రమా సత్యవతి సమేత సత్యనారాయణ స్వామివారి ఆలయంలో ఆదివారం 120మంది దంపతులు సామూహిక సత్యదేవ వ్రతాలు ఆచరించారు. ఈవో పి.టి.వి.సత్యనారాయణ ఉచితంగా పూజా సామగ్రి అందజేశారు. అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

జాతీయ శిక్షణకు సూర్యనారాయణ ఎంపిక

కె.గంగవరం, జనవరి 7: పామర్రు ఉన్నత పాఠశాల బయిలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు పసిగాడి హరిసూర్యనారాయణ రీజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో మైసూరులో జరిగే జాతీయ శిక్షణకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన 29మందిలో హరిసూర్యనారాయణ ఒకరు.

ఆర్పీఐ విజయానికి కృషి చేయాలి

ముమ్మిడివరం, జనవరి 7: రానున్న సార్వత్రిక ఎన్ని కల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు ఎస్ఎం రుషి పిలుపునిచ్చారు. స్థానిక పోలమ్మ చెరువుగట్టున జైబుద్ధ పార్కులో పంతగడ నరసింహ మూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముమ్మిడివరం అసెంబ్లీ అభ్యర్థిగా మట్టా సిద్ధార్థగౌతమ్‌ను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. బళ్ల సత్యనారాయణ, ఈపీవీ సత్యనారాయణ, చీకురుమిల్లి శ్రీనివాస్, పంతగడ అప్పారావు, మోకా కృష్ణమూర్తి, వెంటపల్లి నాగేశ్వరరావు, చీకురుమెల్లి చిరంజీవి, రేవు శ్రీను, ఎస్.పృథ్విరాజ్, కె.వెంకటరమణ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రదానం

అమలాపురం టౌన్, జనవరి 7: ఏపీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అమలాపురం బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, బండి రాధమ్మ పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం 25మంది ఉత్తమ మహిళా బీసీ ఉపాధ్యాయులకు సావిత్రిబాయి పూలే అవార్డులను ప్రదానం చేశారు. సంఘ నాయకులు ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎ.శ్రీనుబాబు, జీవీ రమణ, నగభేరి కృష్ణమూర్తి, ఎం.బాలశంకర్, సీహెచ్ రామకృష్ణ, జి.పుల్లయ్యశెట్టి, దర్నాడి గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక



ముమ్మిడివరం, జనవరి 7: ముమ్మిడివరం జడ్పీబాలుర హైస్కూలులో 48ఏళ్లక్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాలలో వేదికయ్యారు. పాఠశాల ఉపాధ్యాయుడు కోర్ల సుబ్బారావు, దొరయ్యనాయుడు, జగతా కేశవరావులు హాజరు కాగా పూర్వ విద్యార్థులు వారిని సన్మానించారు. వారంతా ఒక్కచోట వేదికై పూర్వ స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుని ఒకరినొకరు ఆలింగనంతో ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. నముదూరి రామలింగశాస్త్రి, పసుమర్తి సుబ్రహ్మణ్యం, కాజులూరి రామలింగం, రెడ్డి సత్యనారాయణ, పసుమర్తి గంగరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆబోతుకు తీవ్రగాయాలు

అల్లవరం, జనవరి 7: తుమ్మలపల్లి ఆర్అండ్‌బీ రోడ్డులో ఆదివారం తెల్లవారుజామున లారీ ఢీకొని ఆబోతుకు తీవ్రగాయాలయ్యాయి. వెనుకభాగం కుడికాలు విరిగింది, దవడ, నాలుకలు ఊడిపోయాయి. బెండమూర్లంక పశువైద్యులు ఆబోతుకు వైద్యసేవలు అందించారు.

బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రామచంద్రపురం, జనవరి 7: స్థానిక సత్యజయ కాంప్లెక్స్‌లోగల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ కార్యాల యంలో ఆదివారం బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం ఆవిష్కరించారు. మున్సిపల్ ఏఈ డి.దుర్గాప్రసాద్, ఎం.వెంకటరమణ, ఏజీపీ మురళీ, వానపల్లి శ్రీను, దాసరి శ్రీనుర, కాళా త్రినాద్, కట్టా సూర్యనారాయణ, పంపన దుర్గా పవన్, ఆర్సీసి టేకి మూడి వెంకటేశ్వరరావు, దాసరి సుబ్రహ్మణ్యం, తాపేశ్వరపు గనిరాజు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

రాయవరం, జనవరి 7: చెల్లూరు గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పరామర్శించారు. గ్రామానికి చెందిన చుండ్రు తాతరాజు, ఓబిలినేని పార్వతి మృతి చెందారు. వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న దార్ల సరోజినీ, పోతంశెట్టి గురయ్యలను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీవైఎస్ ఎంపీపీ దేవు వెంకట్రాజు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు, కాదా శ్రీను, పసల విద్యాధర్, దార్ల సుధీర్‌బాబు, జనసేన నేత వల్లూరి సత్యప్రసాద్ పాల్గొన్నారు.